This Question Paper contains 4 Printed Pages.

**21T(A)**

# SOCIAL STUDIES, Paper - I

*(Telugu version)*

**Parts A and B**

***Time : 2 hours 45 min.]*** ***[Maximum Marks : 40***

**సూచనలు:**

1. మీకివ్వబడిన **2** గం॥ **45** ని॥ల సమయంలో **15** ని॥ల సమయం ప్రశ్నాపత్రం చదివి అవగాహన చేసుకోవడానికి కేటాయించబడినది.
2. మీకిచ్చిన జవాబు పత్రంలో **Part-A** కు చెందిన ప్రశ్నలకు సమాధానాలు రాయండి.
3. భారతదేశ పటమును **Part-A** జవాబు పత్రానికి జత చేయాలి.

---

## Part - A

***Time : 2 Hours*** ***Marks : 35***

**సూచనలు:**

1. **Part-A** లో మూడు సెక్షన్లు **I, II, III** ఉన్నాయి. అన్ని ప్రశ్నలకు సమాధానములు రాయండి.
2. **Sections - III** లోని ప్రతి ప్రశ్నకు అంతర్గత వెసులుబాటు (internal choice) కలదు.

### SECTION - I

**సూచనలు:** *7×1=7 marks*

*(i)* **అన్ని** ప్రశ్నలకు సమాధానములు రాయండి.

*(ii)* ప్రతి ప్రశ్నకు **1** మార్కు.

*(iii)* ప్రతి ప్రశ్నకు 1 లేదా 2 వాక్యాలలో సమాధానం రాయండి.

1. భారతదేశంలో డిసెంబర్, జనవరి నెలలలో ఉష్ణోగ్రతలు తక్కువగా ఉండడానికి గల కారణం తెలుపుము.



www.sakshieducation.com

www.sakshieducation.com



★ **కింది బార్ గ్రాఫ్‌ను పరిశీలించి 2, 3, 4, 5 ప్రశ్నలకు సమాధానములు రాయుము.**




2. పై గ్రాఫ్ దేని గురించి తెలియజేస్తుంది?

3. 1991 సంవత్సరంతో 2011 సంవత్సరంను పోల్చినపుడు లింగ నిష్పత్తిలో మార్పు దేనిని సూచిస్తుంది?

4. లింగ నిష్పత్తి అంటే ఏమిటి?

5. భారతదేశంలో స్త్రీల సంఖ్య తక్కువగా ఉండడానికి గల కారణం ఏమిటి?

★ **కింది పటము చదివి 6, 7 ప్రశ్నలకు సమాధానములు రాయుము.**



పటం : భారతదేశం–ఉత్తర దక్షిణ, తూర్పు–పడమరల విస్తీర్ణం, ప్రామాణిక రేఖాంశం

6. భారతదేశాన్ని దాదాపుగా రెండు భాగాలుగా విభజిస్తున్న అక్షాంశం ఏది?

7. ఏ రేఖాంశాన్ని భారత ప్రామాణిక రేఖాంశంగా పరిగణిస్తారు?

21T(A)

T

www.sakshieducation.com

www.sakshieducation.com



## SECTION - II

*6×2=12 marks*

**సూచనలు :** (i) **అన్ని** ప్రశ్నలకు సమాధానములు రాయండి.

(ii) ప్రతి ప్రశ్నకు **రెండు** మార్కులు.

(iii) ప్రతి ప్రశ్నకు **4** నుండి **5** వాక్యాలలో సమాధానాలు రాయండి.

8. క్రింది 'పై' గ్రాఫ్‌ను పరిశీలించి విశ్లేషించండి.




(A) వ్యవసాయం

(B) పరిశ్రమలు

(C) వ్యాపారం, హోటళ్ళు, రవాణా, ప్రసారాలు

(D) ఆర్థిక, బీమా, స్థిరాస్తి

(E) ప్రజా, సామాజిక, వ్యక్తిగత సేవలు

9. ప్రపంచీకరణకు దోహదం చేసిన కారణాలను ఏవైనా నాల్గింటిని రాయండి.

10. భూగోళం వేడెక్కటాన్ని నివారించుటపై రెండు నినాదాలు తయారు చేయండి.

11. ఒక దేశ అభివృద్ధిలో పర్యావరణ ప్రాముఖ్యతను తెలియజేయుము.

12. పట్టణీకరణ వలన కలుగు సమస్యలను విశ్లేషించండి.

13. వ్యవస్థీకృత రంగంలో పనిచేసే కార్మికులకు కలుగు సౌకర్యాలను తెలుపుము.

## SECTION - III

*4×4=16 marks*

**సూచనలు :** (i) ప్రతి ప్రశ్నకు **నాలుగు** మార్కులు.

(ii) ప్రతి ప్రశ్నలో ఇవ్వబడిన రెండు ప్రత్యామ్నాయ ప్రశ్నలలో **ఒకదానిని** ఎన్నుకొని సమాధానం రాయండి.

(iii) ప్రతి ప్రశ్నకు 8 నుండి 10 వాక్యాలలో సమాధానం రాయండి.

(iv) **17వ** ప్రశ్నకు సమాధానములను మీకివ్వబడిన భారతదేశ పటంలో గుర్తించండి.

14. వలస వెళ్ళినపుడు ప్రజలకు కలిగే లాభనష్టాలను వ్రాయుము.

**లేదా**

తుంగభద్ర నదీ ప్రాంతంలో నీటి వినియోగం గురించి వివరింపుము.



www.sakshieducation.com

**15.** కార్మిక చట్టాల సడలింపు వలన కంపెనీలు ప్రస్తుతం ఏ విధంగా లాభపడుతున్నాయి?

**లేదా**

ప్రస్తుతం దేశానికి 'ఆహార భద్రత' అవసరం ఎంతవరకు ఉంది?

**16.** క్రింది పేరాని చదివి, వ్యాఖ్యానించండి.

దేశంలో అనేక ప్రాంతాలలో మగపిల్లల చదువుతో పోలిస్తే ఆడపిల్లల చదువుకు తక్కువ ప్రాధాన్యత ఇస్తున్నారు. ఆడపిల్లలు కొన్ని తరగతులు చదువుతారు కాని పాఠశాల విద్య పూర్తి చేయరు.

**లేదా**

క్రింది పేరాని చదివి, వ్యాఖ్యానించండి.

ఉత్పత్తి కారకాలలో శ్రమ ప్రధాన కారణమైనందున కొత్త వ్యవసాయ పద్ధతులు ఎక్కువ శ్రమను ఉపయోగించుకోగలిగితే బాగుంటుంది. దురదృష్టవశాత్తు ఇటువంటిది జరగలేదు. వ్యవసాయంలో శ్రమను మితంగా ఉపయోగించుకుంటున్నారు. దాంతో శ్రామికులు అవకాశాల కోసం వెదుక్కుంటూ పక్క గ్రామాలకు, పట్టణాలు, నగరాలకు వలస వెళుతున్నారు. కొంతమంది కార్మికులు గ్రామంలో వ్యవసాయేతర పనులు చేపడుతున్నారు.

**17.** మీకివ్వబడిన **భారతదేశ పటంలో** క్రింది వానిని గుర్తించండి.

*(a)* ఒక భారత ద్వీపకల్ప నది

*(b)* ముంబాయి

*(c)* హిమాలయ పర్వతాలు

*(d)* సర్కార్ తీరం

**లేదా**

*(a)* వింధ్య పర్వతాలు

*(b)* చెన్నై

*(c)* ఏదైన ఒక వేసవి విడిది

*(d)* అరుణాచల్ ప్రదేశ్

---



www.sakshieducation.com